# వేటగాడు-దుప్పి పెళ్లాం

## ఆఫ్రికా జానపద కథలు



కథనం :

కె.బి.గోపాలం

Creative Links
PUBLICATIONS

# కథల వరుస..


| | | |
|---|---|---|
| కథ అంటే ? | ....... | 5 |
| వేటగాడు - దుప్పి పెళ్లాం | ....... | 7 |
| తాబేలు - చిరుతపులి | ....... | 12 |
| ఏనుగు - అడవికుక్క | ....... | 17 |
| రైతు - దుమ్ములగొండ్లు | ....... | 21 |
| ఆశపోతు తాబేలు | ....... | 26 |
| ఒంటికాలి మనిషి - తాబేలు | ....... | 31 |
| మేకతల్లి - దాని పిల్లలు | ....... | 36 |
| దుమ్ములగొండి చారలు | ....... | 41 |
| డోలులో అబ్బాయి | ....... | 44 |
| ఆదాము కొండ | ....... | 48 |
| ఏడు కుక్కలుగల మనిషి | ....... | 50 |
| ముహమ్మదు కథ | ....... | 56 |
| వేటగాడు | ....... | 60 |
| పెద్దతలగల కొడుకు | ....... | 64 |
| వేటమానిన వేటగాడు కోబా | ....... | 70 |
| ధనవంతుడు - మేక | ....... | 73 |
| ధైర్యంలేని బడాయి మనిషి | ....... | 77 |
| జాఫరూ అతని తోబుట్టువుల కథ | ....... | 82 |
| ముల్లుం అనే సైనికుని కథ | ....... | 87 |
| రాజకుమార్తె - ఇద్దరు రాజకుమారులు | ....... | 96 |
| వేటగాని చెల్లెలు పెళ్లి | ....... | 99 |

# వేటగాడు - దుప్పి పెళ్లాం

అనగనగా ఒకప్పుడు ఒక వేటగాడు ఉండేవాడు. అతనికి జంతువుల గురించి చాలా తెలుసు. కానీ తన దుప్పి పెళ్లాన్ని పట్టి ఉంచడంగురించి కొంత కూడా తెలియదు.

ఒకనాడు అతను వేటాడుతూ అడవిలో తిరుగుతున్నాడు. అక్కడ ఒక మడుగు కనిపించింది. జంతువులన్నీ ఆ మడుగులోకి నీళ్లు తాగడానికి వస్తుంటాయి. వేటగాడు కనిపించకుండా దాగి ఉండి ఎదురు చూస్తున్నాడు. అంతలో దుప్పుల గుంపు ఒకటి అక్కడికి వచ్చింది. అతను తన విల్లు, అమ్ములను సిద్ధం చేసుకుంటున్నాడు. అయితే అనుకున్నట్టు దుప్పులు తలవంచి నీళ్లు తాగడం లేదు. పైగా అవి తమ చర్మాలను వదిలేశాయి. మనుషులుగా మారిపోయాయి. అవన్నీ చక్కని దుస్తులు వేసుకుని ఉన్నాయి. దగ్గరలో ఉండే సంతకు పోవాలని అవి తమలో తాము మాట్లాడుకోవడం



వేటగానికి వినిపించింది.

దుప్పులు వెళ్లిపోయిన తరువాత వేటగాడు బయటకు వచ్చాడు. అవి తమ చర్మాలను దాచిన చోటికి చేరుకున్నాడు.

'ఈ చర్మాలలోనుంచి ఒకదాన్ని తీసుకుంటాను. ఇక వింత దుప్పులు తిరిగి వచ్చేదాకా ఇక్కడే వేచి ఉండి ఏమవుతుందో చూస్తాను' అనుకున్నాడతను తనలో తాను.

వేటగాడు అన్నింటికన్నా అందమయిన చర్మాన్ని ఎంచుకున్నాడు. ఆ తరువాత ఒక పొడుగాటి చెట్టెక్కి కూచున్నాడు. నీటి మడుగును ధ్యాసగా చూస్తున్నాడు.

సాయంత్రం అయ్యేసరికి సూర్యుడు అస్తమించసాగాడు. ఆ జీవులు తిరిగి వచ్చాయి. అవి తమ తమ చర్మాలను మళ్లీ తీసుకుని మనిషి

# ఏనుగు - అడవికుక్క

ఒకప్పుడు ఒక పల్లె పక్కన ఉన్న ప్రాంతంలో ఒక పెద్ద ఏనుగు ఉండేది. దానికి కోపం ఎక్కువ. అందరినీ భయపెట్టేది. పల్లెవాళ్లు ప్రయత్నించారు కానీ దాన్ని చంపలేకపోయారు. కనీసం దూరం తరమలేకపోయారు. నిజానికి వాళ్లంతా చాలా భయపడి ఇళ్లు వదలకుండా గడపసాగారు. ఏనుగు చంపుతుందని భయం.

ఊరి పెద్ద తన కాంపౌండు ముందు హాలులో ఒక సమావేశం ఏర్పాటు చేశాడు.

'ఏనుగును నాశనం చేసిన వారికి పెద్ద బహుమతి అంటే చాలా పౌండ్ల విలువగలది ఇవ్వబడుతుంది' ఆయన ప్రకటించాడు.

పెద్ద బహుమతి అన్న ఆలోచనతో కొంతమందికి ఉత్సాహం పుట్టింది. పల్లెలోని మంచివేటగాళ్లు ధైర్యం చేసి తమ విల్లంబులతో ఏనుగును

చంపడానికి బయలుదేరారు. కానీ ఎవరివల్లా కాలేదు.

చివరికి అడవిలోనుంచి ఒక కుక్క బహుమతి తాను స్వంతం చేసుకోవాల నుకున్నది. అది ఊరిపెద్ద దగ్గరకు వెళ్లింది. తాను ఏనుగును చంపుతానని అన్నది.

'నీవు ఆ పని చేయగలిగితే నీకు నేను మంచి తిండి పెడతాను. పడక ఇస్తాను. నా ఇంట్లో నీవు సుఖంగా ఉండవచ్చు. అడవి పొదల్లో బతకనవసరం లేదు. నీకు ప్రకటించిన బహుమతి పొండ్లు కూడా దొరుకుతాయి' అన్నాడాయన. అడవికుక్క కొన్ని ఏర్పాట్లు కావాలన్నది. ఇరవయి మైళ్ల పొడువు, పావు మైలు వెడల్పులతో సూటిగా ఉండే ఒక మైదానం తయారు చేయాలన్నది. గ్రామ పెద్ద అందుకు తగిన ఏర్పాట్లు చేశాడు. అయితే ఏనుగు చుట్టుపట్ల లేని సమయం చూచి ఆ పని చేయించాడు.

పని జరిగింది. అడవి కుక్క అప్పుడు ఏనుగు దగ్గరకు వెళ్లింది.

'నాకు నీతో పరుగుపందెం వేసుకోవాలని ఉంది' అన్నది అడవికుక్క ఏనుగుతో.

'అంటే ఏమిటి నీ అర్థం?' ఏనుగు అడిగింది.

'నేను నీకన్నా వేగంగా పరుగెత్తగలనని చూపించడమే' అన్నది అడవికుక్క జవాబుగా.

'అర్థంలేదు!' అన్నది ఏనుగు.

'అదేదో పోటీలో తేలుతుంది కదా!' అన్నది అడవి కుక్క.

ఏనుగు, కుక్క రెండూను మరుసటినాడు పరుగుపందెంలో పోటీ పడాలని నిర్ణయించుకున్నాయి. అప్పుడు కుక్క ఏనుగును వదిలేసి అడవిలోనున్న తన తోటి కుక్కల దగ్గరికి సాయంకోసం వెళ్లింది.

'మేమెందుకు సాయం చేయాలి?' అవి అడిగాయి.

'ఏనుగు చచ్చిపోతే పల్లెవాళ్లు తమ ఇళ్లు వదిలి దూరంగా వస్తారు. అప్పుడు మనం వాళ్లను పట్టుకోవచ్చు, హాయిగా తినవచ్చు' అడవికుక్క

# ఆశపోతు తాబేలు

ఒకానొకప్పుడు కొండమీద ఒక ముసలి ఆశపోతు తాబేలు ఉండేది. అది మోసకారి తాబేలు కూడా.

ఈ ముసలి ఆశపోతు, మోసకారి తాబేలుకు ఒక భార్య కూడా ఉంది. ఆమెకు రుచిగా వంట చేయడం తెలుసు. చాలామంచి పులుసు కాయడం తెలుసు.

తాబేలు, వాళ్లావిడకు కలిపి పెద్ద కాంపౌండు ఉండేది. అందులో వాళ్లు కుక్కలు, పిల్లులు, మేకలు, కోళ్లు, బాతులను పెంచుకునే వారు. అందులో కొన్ని తాబేటివి, మరికొన్ని భార్యవి.

ముసలి ఆశపోతు మోసకారి కావడంతోపాటు ఈ తాబేలు గొప్ప స్వార్థం కలదికూడా. అది ఒకదానివెంట ఒకటిగా తన కుక్కలు, పిల్లులు, మేకలు, కోళ్లు, బాతులు అన్నింటినీ తినేసింది. వాటన్నింటినీ భార్యే వండిపెట్టింది. అయినాసరే తాబేలు ఆమెకు తినడానికి చాలాకొద్దిగా మాత్రమే

మిగిలించింది. వండినదంతా తానే తినాలని దాని ఆశ. అయితే భార్య మాత్రం ఆ సంగతి పట్టించుకోలేదు. 'నా భర్తతీరు ఎప్పుడూ ఇంతే. అది నాకు అలవాటే' అనుకున్నది ఆమె.

తనవంతు జంతువులన్నింటినీ తిన్న తరువాత తాబేలు ఇక తన భార్యకు చెందిన కుక్కలు, పిల్లులు, మేకలు, కోళ్లు, బాతులను కూడా తినడం మొదలుపెట్టాలనుకున్నది.

'లేదు, నా జంతువులను తిననివ్వను. నా కోళ్లు, బాతులను కూడా నీకు ఇవ్వను' తాబేలు ఎంత అడుక్కుంటున్నా పట్టించుకోకుండా ఆమె అన్నది.

ఇక తాబేలు తన భార్యను ఏదోరకంగా మోసం చేసి తన కోరిక తీర్చుకోవాలనుకున్నది. తనకు ఒంట్లో బాగోలేదని పడుకున్నది.

'త్వరగా వెళ్లి ప్రార్థన చెయ్యి. ఏం చేస్తే బాగవుతుందని అడుగు' అన్నది తాబేలు భార్యతో.

భార్య ప్రార్థన చేయాలని అడవిలోకి బయలుదేరగానే పడుకున్న తాబేలు చాపమీదనుంచి లేచింది. మరోదారి వెంట భార్య ప్రార్థన చేసే స్థలం తెలుసు గనుక, వెళ్లి చేరుకున్నది. తాబేలు ఒక రంధ్రంలో దాగి ఉన్నది. భార్య కొరకు ఎదురు చూచింది. చివరికి ఆమె వచ్చింది. ప్రార్థనచేసి భర్త ఆరోగ్యం బాగుపడే దారి అడిగింది.

'నీ భర్తకు నీవు తప్ప మరెవరూ సాయంచేయలేరు' గుంటలోనుంచి గొంతుమార్చి చిత్రంగా మాట్లాడుతూ తాబేలు జవాబిచ్చింది.

తాబేలు భార్య మళ్లీ ప్రార్థన చేసింది. ఏం చేయాలో చెప్పమన్నది.

'నీ దగ్గర ఉన్న బాగా బలిసిన మేకలను, మిగతా బలిసిన జంతువులను, ఇంకా బలిసిన కోళ్లను, బాతులను వండి పెట్టకపోతే నీ భర్త చావడం తప్పదు' అంటూ తాబేలు జవాబిచ్చింది.

తన ప్రార్థనకు జవాబు దొరికినందుకు సంతోషపడి భార్య తాబేలు

# ఒంటికాలి మనిషి - తాబేలు

ఒకానొక ఊరిపక్కన ఒకానొక తాబేలు ఉండేది. ఆ ఊళ్లో వాళ్లంతా బాగా కలిగిన వాళ్లు. కానీ తాబేలు మాత్రం అలాకాదు. కలిగిన పల్లెవాళ్లనుంచి తిండి దొంగిలించడం ఎలాగని తాబేలు పథకం వేసింది.

మొట్టమొదట తాబేలు ఒక పెద్ద ఎలుకను చంపింది. దాని చర్మంతో ఒక డోలు కట్టింది. ఎముకలతో పిల్లంగ్రోవులను తయారు చేసింది.

డోలు, వాద్యాలను తయారు చేసిన తరువాత తాబేలు ఊళ్లోని వారందరినీ విందుకు పిలిచింది. రాత్రిపూట చంద్రుడు నడినెత్తిన గుండ్రంగా ఉన్నప్పుడు వాళ్లంతా వచ్చారు. వచ్చిన వాళ్లకు తాబేలు తిండిపెట్టింది. అందరినీ కాంపౌండు పెరట్లో ఒకచోట చేర్చి డోలు మోగించడం మొదలుపెట్టింది. తాను డోలు మోగించింది, దాని పిల్లలు పిల్లంగ్రోవి ఊదారు. డోలు, పిల్లంగ్రోవి వాద్యాలు విన్న పల్లెవాళ్లు నాట్యం

మొదలుపెట్టారు. వాళ్లు ఆడకుండా ఉండలేకపోయారు. అలిసిపోయిన దాకా నాట్యమాడి వాళ్లు చివరికి మూర్ఛపోయారు కూడా. తెల్లవారవచ్చింది, అప్పుడు తాబేలు ఊళ్లో వాళ్లను ఇళ్లకు పొమ్మన్నది. పోతూ వాళ్లంతా దయగల తాబేలుకు ధన్యవాదాలు చెప్పారు.

రెండు వారాల తరువాత చూస్తే తాబేలుకు, కుటుంబానికి ఇంట్లో తినడానికి తిండిలేదని తెలిసింది.

'ఇక నేను వేసిన పథకాన్ని వాడి చూచే సమయం వచ్చింది' అన్నది తాబేలు భార్యతో.

తాబేలు, భార్య కలిసి డోలు, పిల్లంగ్రోవులతో కలవారు బతికే పల్లె దగ్గరికి వెళ్లాయి. ఆ ఊళ్లో కావలసినంత తిండి ఉంది. తాబేలు కుటుంబం పెద్దగా పెరిగిన గడ్డి దుబ్బులలో, ఊరికి మరీ దూరం కాకుండా దాగున్నాయి. అయితే ఊరి వాళ్లకు అవి కనిపించవు. సాయంత్రం అయిన తరువాత తాబేలు డోలు మీద దరువు మొదలుపెట్టింది. పిల్లంగ్రోవి పాటకూడా మొదలయింది.

డోలు చప్పుడు వినగానే జనమంతా పని మానేశారు. చేస్తున్నదంతా ఆపేశారు. తిండిని కూడా వదిలి నాట్యం మొదలుపెట్టారు. వాళ్లంతా నాట్యం చేస్తుండగా తాబేలు తన భార్యకు, కుటుంబానికి ఒకమాట చెప్పింది. ఎవరూ లేని ఇళ్లకు వెళ్లి చేతనయినంత తిండి దొంగిలించుకు రమ్మన్నది. ఆ తరువాత తాబేలు, దాని కుటుంబం చీకట్లో పారిపోయాయి.

డోలు మోత ఆగేసరికి డాన్స్ కూడా ముగిసింది. కానీ పల్లె వారు వచ్చి చూస్తే తమ తిండిలేదని తెలిసింది. వాళ్లంతా ఆకలితో ఉండిపోయారు.

తాబేలు మళ్లీమళ్లీ సాయంత్రాలలో పల్లె పక్కకు వచ్చి సంగీతం వాయిస్తుంది. మళ్లీమళ్లీ పల్లెవాళ్లు పట్టలేక అన్నీ వదిలి డోలుమోతకు తగినట్టు నాట్య మాడతారు. ప్రతిసారీ తాబేలు, దాని కుటుంబం ఊళ్లోవాళ్ల తిండిని దొంగి లించుకు పోతాయి.

# దుమ్ములగొండి చారలు

ఒకప్పుడు ఒక సాలీడు ఉండేది. దానిపక్క ఇంట్లో దుమ్ములగొండి ఉండేది.

ఒకనాడు సాలీడు, దుమ్ములగొండి కలిసి నదికి వెళ్లాలని నిర్ణయించాయి. అవి విశాలమయిన నది. ఒక గట్టుకు చేరగానే నది రాజు ఎదురయ్యాడు.

'తమరు కలకాలం జీవింతురుగాక' అన్నాయి సాలె పురుగు, దుమ్ముల గొండి నదిరాజుకు నమస్కారం చేస్తూ.

'మీకూ అభివందనాలు' అన్నాడు నదిరాజు. బహుమానంగా వాటికి బోలెడు చేపలను ఇచ్చాడు.

నదిరాజు వెళ్లిపోయిన తరువాత సాలీడు, దుమ్ములగొండి కలిసి నిప్పు చేశాయి. సాలీడు చేపలను కాలుస్తూ మంట పక్కన కూచున్నది. ఒక్కొక్క చేప ఉడికిన తరువాత దాన్ని భుజంమీదుగా వెనుకకు విసిరిందది. చల్లబడిన

తరువాత వాటిని తినవచ్చునని దాని ఆలోచన. కానీ సాలీడు చేపను విసిరిన ప్రతిసారీ దుమ్ములగొండి వెనుక ఉండి దాన్ని అందుకుంటున్నది, తినేస్తున్నది.

సాలెపురుగు చేపలన్నింటినీ కాల్చిన తరువాత ఇక తిందామని వెనుకకు తిరిగింది. అయితే వెనుక చేపలు లేనేలేవు. తన పొరిగింటాయన వాటిని తిన్నాడని దానికి తెలిసింది. కోపంతో దాని కళ్లలో నీళ్లు వచ్చేశాయి.

'ఎందుకు ఏడస్తున్నావు? నీ చేపలన్నీ తిన్నాను గనుకనా?' దుమ్ములగొండి అడిగింది.

'లేదు, మంటముందు కూచుంటే ఎవరికయినా కళ్లు అలిసిపోతాయి. నీళ్లు వస్తాయి. నీకు తెలియదా' జవాబుగా అడిగింది సాలీడు.

అదే సమయంలో ఒక చిలుక ఎగురుతూ సాలీడు, దుమ్ములగొండి ఉన్న చోటుపైగా పోయింది. చిలుక రెక్కలు చాలా అందంగా ఉంటాయి. ఆ రంగులు చకచకలాడుతుంటాయి.

'ఇక నేను దుమ్ములగొండిమీద పగ తీర్చుకోవాలి' అనుకున్నది సాలె పురుగు తనలోతాను.

'చిలుకను చూచావా, దాని ఈకల అందం, రంగుల చందం చూచావా?' అన్నదది దుమ్ములగొండితో.

దుమ్ములగొండి చిలుకను చూచానన్నది, దాని రంగులను మెచ్చుకున్నది.

'చిలుకకు ఆ రంగులను ఇచ్చింది నేనే' అన్నది సాలీడు.

'మరి సాలీడు, నాకు కూడా అలాగే రంగులు పూయి' అడుక్కున్నది దుమ్ములగొండి.

సాలె పురుగు దుమ్ములగొండికి రంగులను ఇవ్వడానికి ఒప్పుకున్నది.

'మరి నీకు ఏం ఇచ్చుకోవాలి?' అడిగింది దుమ్ములగొండి.

'ఏమీ ఇవ్వనవసరం లేదు, చెప్పింది చేస్తే చాలు' అన్నది మోసకారి సాలె పురుగు.

దుమ్ములగొండి వినయంగా చెప్పిన మాటలను సాలెపురుగు విన్నది.

# ముహమ్మదు కథ

పాత రోజుల్లో ముహమ్మదు అని పిలువబడే ఒక మనిషి ఉండేవాడు. అతను కట్టెలు కొట్టేవాడు. కొట్టిన కట్టెల మోపులను అతను పట్నంలోని బజారులో అమ్మేవాడు. కానీ అతను ఉన్న ప్రాంతంలో ఎక్కువ చెట్లు లేదా పొదలు ఉండ కపోవడం దురదృష్టం. అందుకే అతని పని అంత లాభసాటిగా సాగేది కాదు.

ముహమ్మదుకు భార్యలేదు. అతను ఒక భార్యను పోషించగలగాలంటే అవసరమయ్యే డబ్బును పోగు చేయడం కోసం కష్టపడి పనిచేసేవాడు. తన కాంపౌండులో ఒక గుంట తవ్వి అందులో తన డబ్బునంతా దాచుకున్నాడు. కట్టెలు కొట్టి సంపాదించిన డబ్బులో తిండికి సరిపడే మొత్తాన్ని మాత్రమే వాడుకుని మిగతాదంతా గుంటలో దాచుకున్నాడు.

ముహమ్మదు బాగా కష్టపడి భార్యను తెచ్చుకోవడానికి సరిపడే మొత్తం పోదుపు చేసుకున్న తరువాత అతను డబ్బును తవ్వితీసి ఆ పట్నం వదిలి

వెళ్లాడు. తన గేట్లను, గోడలను వదిలేసి అడవి పక్కన ఉండే ఒక చిన్న పల్లెకు వెళ్లాడు. ఆ పల్లెలో అతనొక అమ్మాయిని కలిశాడు. ఆమె అతనికి భార్యగా ఉండడానికి అంగీకరించింది. అందుకని ముహమ్మదు ఆ అమ్మాయి తండ్రి దగ్గరకు వెళ్లి పెళ్లి ఏర్పాటు చేయమని అడిగాడు.

పెళ్లికి ఊళ్లోని వాళ్లంతా వచ్చారు. పెద్ద పెట్టున విందు జరిగింది. ముహమ్మదు భార్యకు బట్టలు, పాత్రలు, కుండలు, ధాన్యం లాంటి ఎన్నో బహుమతులు వచ్చాయి. ముహమ్మదు కూడా ఆమె కొరకు ధాన్యం, కొన్ని చాపలు కొన్నాడు. సరుకులన్నింటినీ మోయడానికి గాడిదలను కూడా కొన్నాడు.

ముహమ్మదు ఇక తన పట్నానికి బయలుదేరే సమయం అయ్యింది. బట్టలు, పాత్రలు, చాపలు, కుండలు, ధాన్యం మిగతా అన్నివస్తువులను తనవి, తన భార్య సరుకులన్నింటినీ అతను గాడిదల మీదికి ఎక్కించాడు. పల్లెలోని అందరికి వీడ్కోలు చెప్పి అతను, అతని భార్య ప్రయాణం ప్రారంభించారు.

వాళ్లు పట్నపు ద్వారాలను, గోడలను చేరుకోగానే ముహమ్మదు తన భార్యతో, 'నేనుండే పట్నం ఇదే. ఇక్కడే మనం స్థిరపడి బాగుపడదాం. ఈ ద్వారం గుండా మనం లోపలికి వెళదాం' అన్నాడు.

ద్వారం గుండా చాలా ఒంటెలు, గాడిదలు ఇంకా మనుషులు లోపలికి వెళుతున్నారు. ముహమ్మదు అనే కట్టెలు కొట్టే మనిషి ఒక భార్యతోను, బోలెడన్ని సరుకులు, తిండి పదార్థాలను మోసే గాడిదలతోను తిరిగి రావడం చూచి ప్రజలంతా గొప్పగా ఆశ్చర్యపోయారు.

ముహమ్మదు పట్నంలోని అధికారులలో ముఖ్యుడయిన ఒక మనిషిని కలిశాడు. అతని పదవి పేరు గలాదిమా. ముహమ్మదు గలాదిమాకు గౌరవంగా అభివందనాలు చేశాడు. ఇక తన వస్తువులు, భార్యతోబాటు తన కాంపౌండుకు వెళ్లిపోయాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Vetagadu+Duppi+Pellam**

* * *